విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 19 నవంబర్ 2023 8పేజీలు

వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి

పంచమీ తీర్థం

- కనులవిందుగా సిరులతల్లికి స్నపనతిరుమంజనం
- పద్మపుష్కరిణిలో పవిత్రస్నానంతో భక్తుల తన్మయత్వం - అసంఖ్యాకంగా పాల్గొన్న భక్తులు
- అధికారులు, సిబ్బంది, పోలీసులు, శ్రీవారి సేవకుల సేవలను అభినందించిన టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ పద్మావతి అమ్మవారు అవతరించిన పంచమి తిథిని పురస్కరించు కుని కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం పంచమీ తీర్థం(చక్రస్నానం) అశేష భక్తజనవాహిని మధ్య అంగ రంగ వైభవంగా జరిగింది. పద్మ పుష్కరిణిలో అసం ఖ్యాకంగా పవిత్రస్నానం ఆచరించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ లక్షలాది మంది భక్తుల సమూహంలో అమ్మవారి పంచమీతీర్థ మ హెూత్సవం వైభవోపేతంగా జరిగిందన్నారు. గతంలో ఎన్న డూ లేనంతగా 50 వేలకు పైగా భక్తులు అమ్మవారి పద్మ సరోవరంలో

2

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

- అంబేడ్కర్ భావ జావాలాలు ఉన్న వారు బాబును నమ్మబోరు

- డిప్యూటీసీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధి ఒక్క జగనన్నతోనే సాధ్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం పుత్తూరు పార్టీ కార్యాలయం నుంచి సాక్షితో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలనలో బడుగు, బలహీన వర్గాల వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతున్నారని గుర్తు " చేశారు. ఆర్థిక నేరస్తుడిగా శిక్షపడిన చంద్రబాబును బటకు తెచ్చేందుకు కోట్లు వెచ్చించి తీసుకొచ్చిన సిద్దార్థ లూథ్ర కన్ను, కిడ్నీ, క్యాన్సర్ వాధులతో బాధుడుతున్నారని రాష్ట్రాన్ని పాలించేందుకు పనికి రాదని హైకోర్టు, సుప్రీంకోర్టులు సర్టిఫికేట్లు ఇచ్చేంతవరకు ప్రయత్నించి బాబు పూజకు పనికి రాని పుష్యగా సృష్టించడం ఖాయమన్నారు. అందుకులు ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ పాలన నుంచి నేడు జగనన్న వనకు 10 మీడియాలు వక్రీకంరించి రాసినా ప్రజలు అభివృద్ధిని చూసి ఓట్లు వేస్తారని చెప్పారు. అంబేడ్కర్ భావజాలాలు ఉన్న వారు బాబును నమ్మబోరని, చంద్రబాబుతో ఉన్న బడుగు, బలహీన వర్గాల వారికి అంబేడ్కర్ భావజాలాలు లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పూర్తి స్వాతంత్ర్యం వచ్చింది ఒక్క జగనన్న పాలనలో మాత్రమేనని, జగనన్న నా ఎస్సీలు, నా ఎస్టీలు.నా బీసీలు అంటూ పేదల పక్షాన పోరాటం చేస్తున్నారని, చంద్రబాబు పెత్తందారులు వచ్చిన జగనన్న చేతి వెంట్రుకలు కూడా పీకలేరని అన్నారు. చంద్రబాబు చేసిన నేరాలకు శిక్ష తప్పదన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలోను జగనన్న సంక్షేమాలను ప్రవేశ పెట్టడానికి నాయకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. పేదలను డబ్బులతో కొనలేరని, అది ఒక్క జగనన్న సంక్షేమ పథకాలతో సాధ్యమని మంత్రి జ్యోస్యం " చెప్పారు.

ప్రభుత్వ పథకాలను అమలులో

అధికారుల పాత్ర కీలకం

--- జడ్పీ ఛైర్మన్ ---

విశాలాంధ్ర –చిత్తూరు: ప్రజల జీవన విధానాలను మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగాలలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందని ఈ మార్పులను ఉపయోగించుకొని జిల్లాను మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు వీలు ఉందని జిల్లా పరిషత్తు ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. శనివారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో 1,2,4 మరియు 7 స్థాయి సంఘ సమావేశాలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు ఎప్పటికప్పుడు తగిన సహకారం చేసుకుంటున్నారని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇంటింటికి అభివృద్ధి కార్యక్రమాలు చేరుతున్నాయా లేదా అని పరిశీలించాల్సిన బాధ్యత క్షేత్ర స్థాయి లో అధికారులు మరియు ప్రజా ప్రతినిధు లపై ఉందని ఆ విధంగా చేయాలని అన్నారు. జిల్లాలో పలు పరిశ్రమలు తీసుకు రావడం జరిగిందని తాజాగా ఎలక్ట్రికల్ బస్సుల పరిశ్రమను త్వరలోనేశంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. కుప్పం ప్రజలకు సాగునీరు మరియు దాహార్తినితీర్చేందుకు కృష్ణా జలాల ను హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుప్పం బ్రాంచ్ కెనాల్ నుంచి తీసుకు వెళ్లే పనులు వేగంగా జరుగుతున్నాయని మరో 20 రోజుల లోపల ట్రైలర్

2

జగన్ గారూ...!

రహదారులు బాగు చేయండి

........8లో........

మండల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

నిబంధనలకు నీళ్లు...

క్వారీలలో భారీ పేలుళ్లు

8లో

నిత్య పఠనంతో విజయాలు మీవే

-- కమిషనర్ హరిత --

విశాలాంధ్ర - తిరుపతి : విధ్యార్థులు నిత్యం చదువులో నేర్చుకుంటుంటె భవిషత్తు విజయాలు మీవే అంటూ విధ్యార్థులనుద్దేసించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఈ నెల 14వ తేది చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో టీమ్‌గా గెలుపొందిన విధ్యార్థులకు, శనివారం వ్యక్తిగతంగా ప్రైజ్ మనీని కమిషనర్ హరిత తమ చాంబర్లో అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ హరిత విధ్యార్థులతో మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నిత్యం సమాజంలో జరుగుతున్న విషయాలపై అవగాహన కల్గి వుండాలన్నారు. పాఠశాలల్లోని పాఠాలను అవగాహనతో అర్థం చేసుకొని చదువుకుంటె తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. జనరల్ నాలెడ్జ్, కరెంట్ ఏఫైర్స్ పై ఎప్పటికప్పుడు నాల్డెజ్ పెంచుకుంటూ, గ్రూప్ డిస్కెషన్స్‌తో మరింత రాణించాలన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర చిల్డ్రన్స్ హైస్కూల్ టీమ్ విధ్యార్థులు నలుగురు మొదటి బహుమతిగా లక్ష రూపాయాలు, కిరణ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విధ్యార్థులు రెండవ బహుమతిగా 50 వేల రూపాయాలు, అట్లాంటీస్ ది వరల్డ్ స్కూల్ విధ్యార్థులు మూడవ బహుమతిగా 25 వేల రూపాయాలు అందుకున్న సందర్భంగా మరోసారి వారికి కమిషనర్ హరిత ఐఏఎస్ అభినందనలు తెలియజేసి, ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా ప్రైజ్ మనీని అందివ్వడం జరిగింది.

పంచమీ తీర్థం

(మొదటి పేజీతరువాయి) చక్రస్నానం సమయంలో పుణ్యస్నానాలను ఆచరించారని చెప్పారు. ఇంకా వేలాదిమంది భక్తులు వస్తున్నారని, సాయంత్రం వరకు ఈ పుణ్యస్నాన వేడుక జరుగుతూనే ఉంటుందని వివరించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిగాయన్నారు. అన్ని విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది, పోలీసులు, శ్రీవారి సేవకులు, పారిశుద్ధ్య కార్మికులు విశేషంగా కృషి చేశారని వారిని అభినందించారు. భక్తులందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అంతకుముందు ఉదయం శ్రీ పద్మావతి అమ్మవారు పల్లకీలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అనంతరం అమ్మవారికి ఆస్థానం నిర్వహించి ఉత్సవర్లను ఊరేగింపుగా పంచమీతీర్థ మండపానికి వేంచేపు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద తెల్లవారుజామున 5.30 గంటలకు బయలుదేరిన సారె ఉదయం 11 గంటలకు తిరుచానూరు అమ్మవారి ఆలయానికి చేరుకుంది. అర్చకులు పంచమి తీర్థ మండపంలో సారెను అమ్మవారికి సమర్పించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అమ్మవారికి శ్రీవారి కానుక శ్రీ పద్మావతి అమ్మవారి పంచమీ తీర్థం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారు కానుకలు పంపారు. రూ.2.5 కోట్ల విలువైన 5 కిలోల బరువు గల బంగారు కాసులమాల, శ్రీ సుందరరాజస్వామి వారికి యజ్ఞోపవీతాన్ని సారెతో పాటు తిరుపతి పురవీధులలో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి అలంకరించారు. శోభాయమానంగా సిరులతల్లికి స్నపనతిరుమంజనం పంచమీ తీర్థ మండపంలో అమ్మవారికి, చక్రత్తాళ్వార్‌కు ఉదయం వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించిన పచ్చ చామంతులు, యాలకులు, ఆఫ్రి కన్ గ్రేప్స్, రెడ్ మరియు ఎల్లో రోజాపెటల్స్, వట్టివేరు, తులసిమాలలు, కిరీటాలు భక్తులకు కనువిందు చేశాయి. తిరుపూర్ కు చెందిన దాతలు అమ్మవారి మాలలు, కిరీటాలను ప్రత్యే కంగా తయారు చేయించారు. ఆకట్టుకున్న ఫలపుష్పం మండపంపంచమి తీర్థం సందర్భంగా పంచమి మండపం వద్ద ఒక టన్ను పుష్పాలతో ఏర్పాటుచేసిన మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో తామర పూలు, రోజాలు, లిల్లీలు తదితర 6 రకాల, కట్ ఫ్లవర్స్, 6 రకాల సంప్రదాయ పుష్పాలతో గార్డెన్ సిబ్బంది అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం 12 నుండి 12.10 గంటల మధ్య పంచమి తీర్థం(చక్రస్నానం) ఘట్టం ఘనంగా జరిగింది. చక్రత్తాళ్వార్‌తో పాటు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తజనం పద్మ పుష్కరిణిలో పుణ్యస్నానాలను ఆచరించారు. కాగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు బంగారు తిరుచ్చి వాహనంలో అమ్మవారి ఉత్సవర్లను ఊరేగించనున్నారు. అనంతరం రాత్రి 9.30 నుండి 10.30 గంటల వరకు శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఏవి ధర్మారెడ్డి దంపతులు, చంద్రగిరి ఎంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం దంపతులు, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ్ కుమార్, సిఈ నాగేశ్వరరావు, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, లోకనాథం ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నవంబరు 19న పుష్పయాగం నవంబరు 19వ తేదీ ఆదివారం సాయంత్రం 5 నుండి రాత్రి 8 గంటల వరకు ఆలయంలో పుష్పయాగం వైభవంగా జరుగనుంది.

అధికారుల పాత్ర కీలకం

(మొదటి పేజీతరువాయి) నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. సమావే శానికి హాజరైన ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా విధానంలో భారత దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయనంతగా సమూలమైన మార్పులు మన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి చేయడం జరిగిందని వాటిని భావితరాలకు కూడా ఉండేటట్లుగా పూర్తి అవగాహన కల్పించి క్షేత్రస్థాయి లో అమలు అయ్యేలా అధికారులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి స్థాయి సంఘాల సభ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు, డి ఆర్ డి ఏ పి డి రవి, డ్వామా పీడి గంగా భవాని, డిపిఓ లక్ష్మి, ఎస్ ఈ విద్యుత్ శాఖ శ్రీహరి, పిడి హౌసింగ్ పద్మనా భం, డి ఎల్ డి ఓ రవికుమార్, జిఎండిఐసి, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

సహకార సంఘాలను బలోపేతం చేద్దాం

విశాలాంధ్ర–తొట్టంబేడు: పబ్లిక్–ప్రైవేటు భాగస్వామ్యంతో సహకార సంఘాలను బలోపేతం చేద్దామని తంగేళ్లపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మణినాయుడు పిలుపునిచ్చారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా శనివారం తంగేళ్లపాళెం పీఏసీఎస్ వద్ద ఆయన జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణినాయుడు మాట్లాడుతూ... రైతుల అభ్యున్నతికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. రైతులకు రాయితీతో ఎరువులు, విత్తనాలు అందిస్తున్నాయన్నారు. రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. సహకార సంఘాల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో చిరంజీవి రెడ్డి, డైరెక్టర్లు భక్తవత్సలం, ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

పట్టణాల్లో ఎయిర్ పోల్యుషన్ హాట్ స్పాట్ల వద్ద

పచ్చదనం వుండాలి : సమీర్ శర్మ

విశాలాంధ్ర – తిరుపతి : ప్లాస్టిక్ ఉత్పత్తి పరిశ్రమలు తమ వస్తువులను వినియోగదారులు వాడకం అనంతరం రీసైకిల్ కోసం తిరిగి సేకరణ బాధ్యత తీసుకోవాలని రోడ్లపై , గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ ప్లాస్టిక్ వెస్ట్, బాటిల్స్ కనపడరాదని రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ మరియు చైర్మన్ రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి సమీర్ శర్మ అన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక శ్రీ పద్మావతి అతిథి గృహంలో చైర్మన్ పిసిబి , జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి జిల్లా కాలుష్యనియంత్రణ మండలి సమావేశంలో పాల్గొని పలు ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి చైర్మన్ మాట్లాడుతూ రహదారుల్లో, రహదారుల ప్రక్కన ప్లాస్టిక్ సంబంధిత బ్యాగ్ లు, వస్తువులు, ప్రధానంగా బాటిల్స్ కనబడరాదని నిర్లక్ష్యం వహిస్తే భారీ అపరాధ రుసుములు సంబంధిత పరిశ్రమలే చెల్లించాలని, మునిసిపల్ , పంచాయితీ అధికారులు దృష్టిపెట్టాలని అన్నారు. పరిశ్రమలు తమ ఉత్పత్తులను వినియోగం అనంతరం రీ సైకిల్ విధానానికి సేకరించాల్సిన పూర్తి భాధ్యత వుందని, అమలు చేయాలని చట్టం చెబుతున్నదని, లేదంటే అపరాధ రుసుములు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు 165, ప్రవేట్ ఆసుపత్రులు 834, పశువైద్యశాలలు 36 మొత్తం 1035 కు పైగా వున్నాయని అన్నారు. బయోమెడికల్ వేస్ట్ రూల్స్ – 2016 తప్పనిసరి అమలు కావాలని, జిల్లాలో అనుమతి పొందిన బయో వెస్ట్ రీ సైకిల్ కంపెనీ దారులు తప్పనిసరి సేకరణ సమయంలో క్యూఆర్ కోడ్ , బ్లూటూత్ విధానంతోనే ఎంత బరువు వాడిన బయోవేస్ట్ తీసుకెలుతున్నది యాప్ నందు రోజువారి నమోదు జరగాలని సూచించారు. తిరుపతి నగరపాలక వేస్ట్ మేనేజ్ మెంట్ సిస్టం బాగుందని ,ప్రెసిడెన్సియల్ అవార్డు అందుకోవడం అభినదనీయం అని, పోల్యుషన్ హాట్ స్పాట్లలో , ఈ మధ్య ఏర్పాటు చేసిన ఫ్రీ లెఫ్ట్ ల వద్ద ఎకమ్ సంస్థ ప్రతిపాదనలు తీసుకుని పచ్చద నం పెంచాలని అన్నారు. అమెజాన్ , ఫ్లిప్ కార్ట్, స్విగ్గీ , జమాటో వంటి సంస్థలు సరఫరా చేసే ప్లాస్టిక్ వస్తువులు , పాల పంపిణీదారులు వారు సరఫరా చేసే పాల ప్యాకేట్స్ వేస్ట్ సంబంధిత వారే సేకరణ చేపట్ట దానికి చర్యలు చేపట్టి అమలు చేయాలని అన్నది చట్టం చెబుతున్నదని అన్నారు. ప్రధానంగా సానిటరీ ఇన్స్ పెక్టర్ ఎ ఎ బ్రాండ్ ప్లాస్టిక్ , బాటిల్స్ వంటివి ఉంటాయి తెలుస్తుందని ప్రణాళికాబద్ధంగా సూచనలు ఇవ్వడం, సేకరణ పై దృష్టి పెట్టాలని అన్నారు.

అంతర కళాశాలల ఆటల పోటీలలో

ఎస్‌విసిఈ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర – తిరుపతి : స్థానిక తిరుపతి ఐటీ కళాశాలలో జరిగిన అంతర కళాశాలల ఆటల పోటీలు సంయోగ్ –2023 నవంబర్లో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి ఇంజనీరింగ్ కళాశాలలోని వివిధ విభాగాల విద్యార్థులు వాలీబాల్, క్రికెట్, బాస్కెట్బాల్ తదితర ఆటల పోటీలలో పోటీపడ్డారు. ఈ ఆటల పోటీలలో తిరుపతిలోని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సైతం వాలీబాల్ ,బాస్కెట్బాల్ ,క్రికెట్ ,బ్యాడ్మింటన్ ఆటల పోటీలలో పాల్గొన్నారు . ఈ ఆటల పోటీలలో ఎస్విసి కళాశాల విద్యార్థులు వాలీబాల్ పోటీలలో శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులపై రన్నర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి , కళాశాల అధ్యాపక బృందం గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కళాశాలలో చదువుతోపాటు ఆటలలో కూడా నైపుణ్యం చూపించి కళాశాల స్థాయిని పెంచారని ఎందుకు సహకరించిన కళాశాల వ్యాయామ అధ్యాపక బృందం పిఈటిలు కిషోర్ నాయక్ తదితరులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉత్తమ ప్రదర్శన చూపించి రాష్ట్ర స్థాయిలో సైతం రాణించాలని ప్రిన్సిపల్ విద్యార్థులకు సూచించారు.

కొర్లకుంట వెంకటరెడ్డికి నివాళులు అర్పించిన తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -రామచంద్రాపురం : మండలంలోని అనుప్పల్లి గ్రామ పంచాయతీ రేకలచేను గ్రామానికి చెందిన కొర్ల కుంట వెంకట రెడ్డి, బండి నాగిరెడ్డిలు రోడ్డు ప్రమాదానికి గుర్తై మృతి చెందారు. శనివారం వారి స్వగ్రామంలోని నివాసం వద్దకు చేరుకున్న తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మృతులు వెంకటరెడ్డి, నాగిరెడ్డిల పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఏ అవసర మొచ్చినా కష్టమొచ్చినా మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వెంకటరెడ్డి కుమారుణ్ణి, నాగిరెడ్డి కుమారులు ఎర్రంరెడ్డి, మోహన్‌రెడ్డిలను ఓదార్చారు. మోహిత్ రెడ్డి తోపాటు మండల పార్టీ కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షుడు తాతిరెడ్డి వెంకటరెడ్డి వైఎస్ ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొర్లకుంట వెంకట్ రెడ్డికి నివాళులు అర్పించిన పులివర్తి నాని

విశాలాంధ్ర- రామచంద్రాపురం : రామచంద్రాపురం మండలంలోని అనుపల్లి గ్రామ పంచాయతీ రేఖలచేను గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కొర్లకుంట వెంకట్ రెడ్డి మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పార్టీ నాయకులు తో కలసి కొర్లకుంట వెంకట్ రెడ్డి కి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఆయన తో పాటు టీడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి సీని యర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి రావిళ్ళ గిరిబాబు, ఉమాపతి నాయుడు, కోరా హరిప్రసాద్,సురేంద్ర నాయుడు, ముని రత్నం నాయుడు, వెంకటేష్‌నాయుడు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి మండల అధ్యక్షుడిగా శంకర్ రెడ్డి

విశాలాంధ్ర -రామచంద్రాపురం : రామచంద్రాపురం బిజెపి మండల అధ్యక్షుడిగా సి రామాపురం గ్రామానికి చెందిన పి శంకర్ రెడ్డి ని జిల్లా పార్టీ అధ్యక్షుడు జగదీష్ నాయుడు ఆదేశాల మేరకు నియ మించినట్లు జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి చెప్పారు. రామ చంద్రపురం మీడియా కేంద్రంలో ఈ మేరకు అధ్యక్షుడిగా నియా మక పత్రం శంకర రెడ్డికి ఆయన అందించారు. ఈ సంద ర్భంగా బిజెపి నాయకులు శంకర్ రెడ్డి ని శనివారం మీడియా కేంద్రంలో దుశ్శలువా కప్పి , ఘనంగా సన్మానించారు. అనంతరం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీని శంకర్ రెడ్డి అధ్య క్షతన అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అన్ని గ్రామా లలో పార్టీ బలోపేతానికి చర్యలు ప్రారంభించాలని సూచించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న చర్యల ను సంక్షేమ పథకాలను గ్రామాలలో అట్టడుగు స్థాయి వరకు వివరిం చాల్సిన అవసరం మోదీ నాయకత్వంతోనే మన దేశానికి ప్రపంచ స్థాయిలో గొప్ప కీర్తి ప్రతిష్టలు వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి, ఓ బి సి జిల్లా మోక్ష ప్రధాన కార్యదర్శి ఎన్ మున య్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి దామినేటి శివ, మండల నాయ కులు శివశంకర్ రెడ్డి, చండీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

----- కమిషనర్ హరిత -----

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ హరిత ఒక ప్రకటనలో కోరారు. నగరపాలక సంస్థ పరిధిలోని 50 వార్డులలో 06 వాలంటీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దరఖాస్తుదారుడు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నివాసితుడై ఉండి,10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. వాలంటీర్ల పోస్టుల భర్తీలో 50శాతం మహిళలకు కేటా యించబడుతుందని తెలిపారు. ఈ నెల 26 వ తేదీ వరకు దరఖా స్తును ఆన్‌లైనులో వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోనవలెను. http:// gramawardsachivalayam.ap.gov.in/GSWS/Home/Main-Application->volunteer Recruitment. 27 న దరఖాస్తులు పరిశీలించి, ప్రభుత్వము ఎంపిక చేసినటువంటి అధికారులతో కూడిన సెలక్షన్ కమిటీ పర్యవేక్షణలో ఈ నెల 28న దరఖాస్తుదారులకు ఇంట ర్వ్యూ నిర్వహించి ఎంపిక చేయబడునని తెలిపారు. ఎంపిక అయినటువంటి వారికి 29న జాయినింగ్ ఆర్డర్లు ఇవ్వబడుతుందని తెలిపారు. ఎంపికైన వాలంటీరుకు నెలకు ఐదు వేల రూపాయలు గౌరవ వేతనము ఇవ్వబడునని తెలిపారు. దరఖా స్తులో ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని అన్నారు. అర్హులైనవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

ఓటరు జాబితా అక్రమాలపై విచారణ జరపండి

---- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో ఓటరు జాబితా అక్రమాలపై విచారణ జరపాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటరు జాబితాలో అక్రమాలు, ప్రకృతి వనరుల దోపిడీ గురించి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మతో కలసి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కలెక్టరు వెంకట్రమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 14,848 దొంగ ఓట్లు ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, తన చిన్నాన్న బొజ్జల హరినాథరెడ్డి చనిపోయి ఏడాది దాటినా వారి ఇద్దరి పేర్లు ఇంకా ఓటర్ల జాబితాలో ఉన్నాయన్నారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా లేదని చెప్పడానికి ఇవే నిదర్శనమన్నారు. బీఎల్వోలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా పని చేయడం లేదని ఆయన ఆరోపిం చారు. శ్రీకాళహస్తిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా దొంగ ఓట్ల సమస్య అధికంగా ఉందన్నారు. ఈ సమస్యపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి చనిపోయిన, శాశ్వతంగా వలస పోయిన వారి ఓట్లను తొలగించాలని ఆయన డిమాండు చేశారు. ఇక శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో ప్రకృతి వనరులు యథేచ్ఛగా దోపిడీకి గురవుతున్నారు. స్వర్ణముఖినదిలో ఇసుక అక్రమ రవాణా ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వనరులు కాపాడటానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు.

ప్రభుత్వ భూమి కాపాడండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేవీబీపురం మండలం కాట్రపల్లిలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపా డాలని సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమా మల కోటయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శనివారం శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డిని కలసి వినతిపత్రం సమర్పిం చారు. కాట్రపల్లె రెవెన్యూలోని సర్వే నంబర్ 213లో 4.50ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుని యంత్రాలతో చదును చేస్తున్నా రని వారు ఆరోపించారు. తహసీ ల్దారు కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ప్రభుత్వ ఆక్రమణకు గురవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. ఈ ఆక్రమణలపై ఇప్పటికే పలు పర్యాయాలు అధికారులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని యానాదులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. ఇందుకు స్పందించిన ఆర్డీవో రవిశంకర్ రెడ్డి కేవీబీపురం తహసిల్దారుతో మాట్లాడి ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు.

వాకాడు తీర ప్రాంత అభివృద్ధి చేసిన ఘనత

దివంగత మాజీ మంత్రి బల్లి దుర్గాప్రసాద్‌రావు దే

-------- సీఎం సభను జయప్రదం చేయండి --------

విశాలాంధ్ర - గూడూరు : సీఎం జగన్ ఈ నెల 21వ తేదీన సూళ్లూరుపేటకు రానున్న నేపథ్యంలో శనివారం గూడూరు పట్టణం సొసైటీలోని ఎమ్మెల్యే స్వగృహంలో రాష్ట్ర శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పులికాట్ పూడికతీత పనులకు, సూళ్లూరుపేట కాళంగి నదిపై రూ.35 కోట్లతో నిర్మించే వంతెన నిర్మాణ పనులకు సీఎం జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో రూ.129కోట్లు పులికాట్ పూడికతీత పనులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. దీనికి అన్నిరకాల పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇప్పటికే మంజూరైనట్లు తెలిపారు.గూడూరు నియోజకవర్గంలోని 4మండలాల్లో తీర ప్రాంతాలున్నాయనీ, అందులో వాకాడు మండలంలోని దుగ్గరాజపట్నం, కొండూరు పాళెం, పూడి రాయి దొరువు గ్రామాల్లో ముఖ ద్వారాలు పూడి పోయి ఉన్నాయనన్నారు .గతంలో దివంగత మహానేత బల్లి దుర్గాప్రసాద్ రావు ఎమ్మెల్యేగా, మంత్రి గా, ఎంపీగా ఉన్నప్పుడు వాకాడు మండలం లోని వాకాడు మండలం మన పాళెం హై లెవల్ బ్రిడ్జి ఓపెన్ చేసినప్పుడు అక్కడ ప్రజలు ముఖద్వారం పూడిక పనులు చేపట్టాలని కోరడంతో ఆనాటి ముఖ్యమంత్రి దృష్టికి ముఖాద్వారం సమస్యలు తీసుకెళ్ళితే పట్టించుకోలేదని చెప్పారు. అదేవిదంగా ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు తిరుపతి ఎంపీగా ఉన్నప్పుడు అదే ముఖ్యమంత్రి దృష్టికి ముఖాద్వారం సమస్యలు తీసుకెళ్ళితే పట్టించుకోలేదన్నారు. 2019లో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పులికాట్ సరస్సు ముఖం ద్వారం పనులు చెప్పడతాను హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 129 కోట్ల రూపాయలతో ముఖాద్వారం పనులకు శంకుస్థాపన చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో 50వేల మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, బత్తిని విజయ్ కుమార్, వైసీపీ నేతలు యర్రటపల్లి మధు సూదన్ రెడ్డి, మీరా రెడ్డి, నర్రా మాల రమణయ్య, శ్రీరాం గురుస్వామి, సతీష్ రెడ్డి, అన్నం మురళి, అజీజ్ ఖాన్, అల్తాఫ్, వైసీపీ నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లండి

- ఎస్.జగదీశ్వర్ నాయుడు

విశాలాంధ్ర - చంద్రగిరి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలపరుస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్. జగదీశ్వర్ నాయుడు తెలిపారు. శనివారం భారతీయ జనతా పార్టీ చంద్రగిరి అసెంబ్లీ ముఖ్యనాయకుల సమావేశం ఎస్.మునిగంగిరెడ్డి అధ్యక్షతన చంద్రగిరి ఢిల్లీ హోటల్ లో జరిగింది. ఈ సమాశానికి ముఖ్య అతిథులుగా బిజెపి చిత్తూరు జిల్లా అధ్యక్షులు యస్. జగదీశ్వర్ నాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిస ముద్ర యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, పేదలకు పక్కా గృహాలు, లాంటి 193 పథకాలను గ్రామస్థాయికి తీసుకువెళ్లి ప్రతి ఒక్క పోలింగ్ బూత్ స్థాయి వరకు తెలియజేయాలని కోరారు. అలాగే సంస్థాగతంగా మండల కమిటీలు పోలింగ్ బూత్ కమిటీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మండల అధ్యక్షుడుగా శంకర్ రెడ్డి, పాకాల మండల అధ్యక్షులుగా బ్రహ్మం ని నియమించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సుబ్రమణ్యం యాదవ్, గాలి పుష్పలత, ఖాయం హరినాథ్ రెడ్డి, జిల్లా ఉపా ధ్యక్షులు శ్రీధర్ బాబు, నాయకులు టి.మధు బాబు, దీనదయల్ నాయిడు, తిలక్ యాదవ్, వెంకటాద్రి, దొరస్వామి, నరేష్ నాయుడు, రామకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లగేజ్ ఆటోను ఢీకొన్నకారు

-ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండల పరిధిలోని తొండవాడ ప్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ముందు వెళ్తున్న లగేజ్ ఆటోను చిత్తూరు వైపు నుండి తిరుపతికి వెళుతున్న జిఎ07ఎల్8032 నెంబరు గల కారు వెనుక నుంచి ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణి స్తున్న చంద్రగిరి పట్టణం వికలాంగుల కాలనీ కి చెందిన మునికృ ష్ణయ్య (60)మృతి చెందారు. కృష్ణమ్మ, విక్కీ, చిరంజీవి, ఆదిలక్ష్మి గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 ద్వారా తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ముని కృష్ణయ్య కుటుంబ సభ్యులు మొక్క జొన్నల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం ఉదయం లో మొక్కజొన్నలు కొనుగోలు చేసుకుని తిరుపతికి లగేజి ఆటోలో తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు సంఘటనా స్థలం చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డివైడర్ ను ఢీకొన్న టవేరా వాహనం

-ఐదు మందికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై ముంగిలిపట్టు సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో టవేరా వాహనంలో ప్రయాణిస్తున్న వారు స్వల్పగాయాలతో బయట పడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి, టవేరా వాహనం తమిళనాడు నమక్కల్ నుంచి దైవదర్శనం కోసం శుక్రవారం తిరుమలకు బయలు దేరి వస్తుండగా ముంగిళిపట్టు సమీపంలో రోడ్డు మధ్యలో గల డివైడర్ ను శనివారం ఉదయం ఢీ కొంది. టవేరా వాహనంలో 11 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. చంద్రగిరి పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యథేచ్ఛగా తెల్లరాయి తవ్వకాలు

---- 11 హిటాచీలు సీజ్ చేసినా తవ్వకాలు యథాతథం ----

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రూరల్ పరిధిలోని కొమ్మనేటూరు, రూరల్ పరిసర ప్రాంతాల్లో యథేచ్ఛగా తెల్లరాయి అక్రమ త్రవ్వకాలు సాగుతున్నాయి. కొంతమంది వ్యాపారులు సిండికేట్ గా మారి భారీ యంత్రాలతో తవ్వకాలు చేపడుతున్నట్లు తెలిసింది. పదిహేను రోజుల క్రితం గూడూరు ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ గూడూరు, చిల్లకూరు మండలాలలో ఆకస్మిక దాడులు నిర్వహించి 11 హిటాచీలు, ఒక జేసీబీ, ట్రాక్టర్లు సీజ్ చేశారు. అలాగే మైనింగ్ శాఖ అధికారులు తెల్లరాయి తరలిస్తున్న 20కు పైగా లారీలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో కొన్ని రోజులు గప్ చుప్ గా ఉన్న తెల్లరాయి అక్రమార్కులు మళ్లీ రెండు రోజులుగా తవ్వకాలు ప్రారంభించినట్లు సామాజిక మాధ్యమాలలో పెద్ద ఎత్తున పోస్టింగ్ లు వస్తున్నాయి. జిల్లాలో ఈ నెల 21వ తేదీన సీఎం పర్యటన ఉండడంతో దాదాపు జిల్లా యంత్రాంగమంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్న సమయాన్ని ఆసరాగా తీసుకుని తెల్లరాయి తవ్వకాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది.

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

----- పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ -----

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారు ఏ ఒక్కరు తప్పిపోకూడదని పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ పథకాలపై సమీక్షించారు. మండలం కేంద్రంలోని పంచాయతీ సచివాలయ సమావేశం హాలులో శనివారం కనమనం బేడు, బుచ్చినాయుడు కండ్రిగ గ్రామ సచివాలయం పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ అభివృ ద్ధిపై సచివాలయం అధికారులతో వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందించాలన్నారు, సంక్షేమ పథకాలు అభివృద్ధి పై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని అమే హెచ్చరించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో భూ సర్వే ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులు సర్వేపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు.సమస్యల పరిష్కారానికి ప్రజలకు నిర్లక్ష్యం వహించకుండా పనులు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు, విద్యా దీవెన, ఆరోగ్య సురక్ష, వివిధ పథకాలపై ప్రతి వాలంటరీ వద్ద సమాచార వివరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు, పంచాయతీలలో అర్హత కలిగిన పెన్షన్ దారులను గుర్తించా లన్నారు. ఇప్పుడు నమోదు చేస్తే కొత్త ఏడాదికి వారికి మంజూరు అవుతుందని వివ రించారు, గ్రామంలో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, పారిశుద్ధ్యం పై చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్య మంత్రి వైస్ యస్ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు , వాలంటీర్ వ్యవస్థ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేసేలా కృషి చేయాలని అప్పుడే వైయస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలకు సార్థకత ఏర్పడుతుంద న్నారు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి కుటుంబంలో ఏదో ఒక రూపంలో అందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూదురు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కేఎం రాజ సచివాలయం కార్యదర్శి వెంకట సుబ్బారావు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర సన్నాహక సమావేశం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 11వ తేదీ నుండి నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కే. వెంకటేశ్వర రావు, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం. భారతి, గూడూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వీఆర్. శివకుమార్, తిరుపతి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పి. కరీముల్లా ఖాన్, సీనియర్ వ్యాయామవిద్య ఉపాధ్యాయులు ఎస్. సుబ్రహ్మణ్యం, సమావేశంలో గూడూరు మండలంలోని 40 సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హమాలీ వర్కర్స్ జిల్లా మహాసభలను

జయప్రదం చేయండి

- హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ డీ. రవి

విశాలాంధ్ర - గూడూరు : డిసెంబర్ 3వ తేదీన తిరుపతి జిల్లా కేంద్రంలోని బైరాగిపట్టెడ సీపీఐ కార్యాలయంలో నిర్వహించనున్న హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ డీ. రవి పిలుపునిచ్చారు. శనివారం గూడూరులోని కూరగాయల మార్కెట్ వద్ద మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మహాసభలు దోహదపడుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ముఠా కార్మికులు, హమాలీలు డిసెంబర్ 3, 4 తేదీలలో నిర్వహించనున్న మహాసభలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, హమాలీ వర్కర్స్ యూనియన్ గూడూరు శాఖ నాయకులు ముత్తు, వెంకటేష్, వెంకటయ్య, హమాలీలు పాల్గొన్నారు.

డిసెంబర్ 5న టాక్సీ డ్రైవర్స్

యూనియన్ జిల్లా మహాసభలు

విశాలాంధ్ర - గూడూరు : డిసెంబర్ 5వ తెదీన టాక్సీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా మహాసభలు తిరుపతి బైరాగిపట్టెడ సీపీఐ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏపీ. బాలు తెలిపారు. శనివారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం వద్ద టాక్సీ డ్రైవర్స్ యూనియన్ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏపీ బాల మాట్లాడుతూ పెరిగిన, పెట్రో, డీజిల్ ధరలకు అనుగుణంగా బాడుగలు పెరగలేదన్నారు. పోటీతత్వం పెరిగి టాక్సీ డ్రైవర్లు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వాహన పన్నులను సైతం మూడు రెట్లు పెంచేయడం, నిత్యం రవాణా శాఖ దాడులతో టాక్సీ డ్రైవర్ల జీవనం దుర్భరంగా మారిందన్నారు. టాక్సీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు డిసెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న టాక్సీ డ్రైవర్లు వందలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఈ. నాగేంద్ర, శశి కుమార్, సురేంద్ర, మణి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు బాగుచేయండి

గుంతల రోడ్లు పై పడవలు వదిలి టిడిపి-జనసేన నిరసన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నియోజకవర్గంలో నెలకొన్న గుంతలు రోడ్లపై నిరసన తెలుపుతూ టిడిపి-జనసేన నాయకులు నియోజకవర్గంలో పర్యటించి, గుంతల రోడ్లపై పేపర్ పడవలు వదిలి వినూత న్నంగా నిరసన తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గుంతలమయం అయిన రోడ్లు గురించి డిజిటల్ క్యాంపె యిన్ ద్వారా జగన్ ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రజలకి తెలిసే కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీకాళ హస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో జనసేన - టీడీపీ నాయకులు శ్రీకాళహస్తి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ, దక్షణ కైలాసగిరి కాలనీ, తొట్టంబేడు మండలం కొత్త కండ్రిగ గ్రామాల్లో పర్యటించారు. గుంతలమయం అయిన రోడ్డులో పేపర్ పడవలు వదిలి నిరసన వ్యక్తం చేశారు. గుంతల రోడ్ల చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో హాష్ టాగ్ గుంతల రాజ్యం ఏపి, వై ఏపి హేట్స్ జగన్ ప్రచురించారు. ఈ సందర్భంగా నగరం వినూత, చక్రాల ఉష మాట్లాడుతూ 4.5 సంవత్సరాలు తట్టెడు మట్టి వెయ్యలేని ముఖ్యమంత్రి 3 రాజధానులు కడుతాడా, కొత్త రోడ్లు వెయ్యలేదు, కనీసం గుంతలకి మట్టి కూడా వెయ్యలేని దయనీయ పరిస్థితిలో రాష్ట్రం ఉందన్నారు. గుంతలమయం అయిన రోడ్డులో ప్రజల ప్రయాణం తీవ్ర ఇబ్బందిగా వాహన దారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. 5 నెలల్లో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని రోడ్లు బాగు చేసి, అవసరం అయిన దగ్గర కొత్త రోడ్లు వేస్తామని ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, పట్టణ ఉపాధ్య క్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల అధ్య క్షులు కొప్పాల గోపి, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు పేట చంద్ర శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, దినేష్, కవిత, గురవయ్య, జ్యోతి రామ్, రాజేష్, సురేష్, జనసైనికులు శివ, హేమంత్, తులసీ రామ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

కాపు సేన శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులుగా

అరిగల వేణుగోపాల్ నియామకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కాపు సేన శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులుగా అరిగల వేణుగోపాలనాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వేణుగోపాలనాయుడుకు అందజేశారు. కాపు సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు మాజీ హోం మంత్రి హరి రామ జోగయ్య స్థాపించిన కాపు సంక్షేమ సేన, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీ పసుపులేటి హరిప్రసాద్ సూచనల మేరకు కాపు సేన ఉమ్మడి చిత్తూరు జిల్లా జిల్లా కోఆర్డినేటర్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధు బాబు శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులుగా అరిగల వేణు గోపాల నాయుడుకు నియామక పత్రం జారీ చేశారు. ఈ మేరకు జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీ పసుపులేటి హరిప్రసాద్ నియామక పత్రాన్ని అరిగల వేణు గోపాల నాయుడుకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అరిగల వేణు గోపాల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు హరి రామ జోగయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ బత్తిన మధుబాబు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుడాక్టర్ శ్రీ పసు పులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూ రు జిల్లా సెక్రటరీ కొ ట్టేసాయిలకు కృతజ్ఞ తలు తెలియజేశారు. అదేవిధంగా కాపు సేన అభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని అరిగల వేణు గోపాల నాయుడు తెలియజేశారు. నియోజ వర్గం లోని అన్ని మండలాలలో కమిటీలను వీలైనంత తొందరలో బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాషిని, దండి రాఘవయ్య, సునీత, బహదూర్ పేట కృష్ణ, శరవణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం మలన్నను దర్శించుకున్న ముక్కంటి పాలకమండలి ఛైర్మన్ అంజూరు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శనివారం దర్శించుకున్నారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేసి అనంతరం శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం అధికారులు ఏఈఓ మోహన్, శ్రీకాళహస్తి దేవస్థాన అధికా రులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, దేవస్థాన సిబ్బంది సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వర రావు, దేవస్థానం అర్చకులు, గిరి ప్రసాద్ గౌడ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బిగ్ స్క్రీన్‌పై భారత్ ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్

---- ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ హరిత ----

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలో క్రికెట్ క్రీడాభిమానుల కొరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ కప్ ఫైనల్ పోటీలను వీక్షించేందుకు బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత అన్నారు. ఇందుకు సంబంధించి ప్రకాశం పార్కులో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం రాత్రి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచ వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్ ను తిలకించేందుకు అతిపెద్ద స్క్రీన్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రకాశం పార్కు లో మధ్యాహ్నం 1 గంటల నుంచి మ్యాచ్ ముగిసేంత వరకు ప్రత్యక్ష ప్రసారమయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. సుమారు 24 అడుగుల ఎత్తు 48అడుగుల వెడల్పు కలిగిన అతి పెద్ద స్క్రీన్ లు, లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అభిమానులు అందరూ ప్రశాంతంగా వీక్షించేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. కమిషనర్ వెంట డి. ఈ. విజయకుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

భారత్ గెలవాలని పూజలు

విశాలాంధ్ర - వాకాడు: వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ గెలవాలని మండల పరిధిలోని తూపిలిపాలెం గ్రామంలోని సముద్ర తీరంలో క్రికెట్ అభిమానులు శనివారం పూజలు నిర్వహిం చారు .రేపు అనగా,ఆదివారం జరగబోవు వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో భారత్,ఆస్ట్రేలియాల మధ్య జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లో భారత్ గెలవాలని ఆమ్ ఆద్మీ నాయకులు తూపిలి పాలెం క్రికెట్ టీం కెప్టెన్ అప్పం గారి జైపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాటం వెంకటరమణయ్య,కొండూరు చిన్న,వెంకటేశ్వర్లు,నడుపు కాపు జయరామయ్య,విజయ,బ్రహ్మయ్య,గణేష్,నాగ,కొండ ఏడుకొండలు,వెంకటరమణ,కమల్ హాసన్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి మండల విద్యాశాఖాధికారిణి భువనేశ్వరి కోరారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాలకు చెందిన విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భువనేశ్వరి హాజరయ్యారు. గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్ పర్సన్ మధుబాల, ,ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, గ్రంథాలయ అధికారులు లావణ్య, హరిక్రిష్ణ, రిటైర్డ్ గ్రంథాలయ అధికారి చెంచురెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దర్జాగా ప్రభుత్వ స్థలం కబ్జా

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం కొండ గుంట గ్రామంలోని మద్యం దుకాణం వెనుక వైపున ఉన్న స్థలం ఓ వ్యక్తి దర్జాగా కబ్జా చేసి భవన నిర్మాణానికి గుంతలు తవ్వారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆక్రమణదారుల బారినుండిఆస్థలాన్నిస్వాధీనంచేసుకోవాలనిగ్రామస్తులుకోరుతున్నారు.ఆదిశగా రెవెన్యూ అధికారులు స్పందించాల్సి ఉంది.

కడతట్లపల్లిలో వైస్సార్ ఫ్యామిలీ కార్యక్రమం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లె : వైద్యాధికారి ఆధ్వర్యంలో కడతట్లపల్లి గ్రామంలో డాక్టర్ వైయస్సార్ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం శనివారం జరిగింది. రక్త పోటు మధుమేహ వ్యాధిగ్రస్తులకు గర్భ వతులు బాలింతలు చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.నవజాత శిశు సంరక్షణ వారోత్స వాల్లో భాగంగా గ్రామంలో సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ అవగాహన కల్పిస్తూ తల్లిపాలు వ్యాధి నిరోధక టీకాలు యొక్క ప్రాముఖ్యత గురించి శ్వాసకోశ వ్యాధులు నివారణ చేతులు శుభ్రత అనుబంధ ఆహారము పోషకాహారము గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఇన్‌బా ఎర్రమరెడ్డి బేబీ అంగన్వాడీ సిబ్బంది నసరీన్ గౌతమి మనీ పాల్గొన్నారు.

టిడిపి నాయకున్ని పరామర్శించిన టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల సందర్భంలో భాగంగా ఆగస్టు 4న పుంగనూరు రాకలో భాగంగా జరిగిన అల్లర్ల ఘటనలో మండలంలోని వనమలదిన్నె గ్రామానికి చెందిన రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు పాలడుగు రెడ్డప్ప నాయుడుకి తీవ్ర గాయాలు కావడంతో బెంగళూరులోని మణిపాల్ ప్రదేశాల నందు రెండు పర్యాయాలు సర్జరీ చేసుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా చల్ల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అల్లర్ల ఘటనలో పోలీసులు మా నాయకులపై లాఠీచార్జ్ చేయడం వలన అనేకమంది మా పార్టీ నాయకులు తీవ్ర గాయాలు కావడం జరిగిందన్నారు కానీ పోలీసులు మాత్రం వారు చేసినది మరిచి మా నాయకులపై అక్రమ కేసులు పెట్టి అనేక మందిని జైలు పాలు చేసి వారి కుటుంబాలను ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు ఏదేమైనా ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ ప్రకారం పని చేసే పోలీసులు ప్రభుత్వ పెద్దల ఒత్తిడి వలన ఇలా చేయడం దారుణమన్నారు రాబోయే రోజుల్లో ఇలాంటి వారికి బుద్ధి చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు పాలడుగు రెడ్డప్ప నాయుడు మాట్లాడుతూ నాపై అభిమానంతో మా నాయకులు వచ్చి పరామర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు మాపై దాడులు చేసి భయపెట్టాలని చూస్తే భయపడేది లేదన్నారు మా ఊపిరి ఉన్నంతవరకు టిడిపి కోసం పని చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సీవీ రెడ్డి పోలీస్ గిరి మాధవరెడ్డి మైనార్టీ నాయకులు మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష సద్దాం చిన్న మోహన్ నాయుడు గిరి నాయుడు, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

అభయ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.8.50 లక్షలు విరాళం అందజేత!

విశాలాంధ్ర - పుంగనూరు:ఎన్ వి ఆర్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి రాజకీయ ప్రవేశమే లక్ష్యంగా ప్రజా ఆశీర్వాదం కొరకు ప్రజలతో మమేకమనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అందులో భాగంగా పట్టణంలోని ఎన్ ఎస్ పేట ప్రాంతంలో పర్యటించారు. అడుగడుగున ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ ముఖ్యంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆయన ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా సేవే మార్గమే లక్ష్యంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఉన్నతికి నాకు ఉన్నదానిలో కొంత సహాయం చేస్తూ రావడం జరిగిందన్నారు. చాలామంది నన్ను రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించడంతో మీ ఆశీర్వాదం కోసం మీ వద్దకు రావడం జరిగిందన్నారు. మీరు ఇచ్చే ఆశీర్వాదంతో రాజకీయ ప్రవేశం చేస్తానన్నారు ఎన్ఎస్ పేట ప్రాంతంలో ప్రజలు స్థానికంగా ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయం శిథిలావస్థలో ఉందని ఆలయాన్ని అభివృద్ధి చేయడం కొరకు మీరు ముందుకు రావాలని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ని కోరగా అప్పటికప్పుడే ఆలయ నిర్మాణం కోసం రూ. 8.50 లక్షలు ఎన్ వి ఆర్ ట్రస్ట్ ద్వారా ఆలయ కమిటీ సభ్యులకుఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్విఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివ కుమార్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్రెడ్డి, విరుపాక్ష జైపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిషోర్ రెడ్డి హరి నాయక్ బాలాజీ నాయక్ రేవంత్ నాయుడు శివ గంగా తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం : సి.ఐ. కృష్ణ రెడ్డి



విశాలాంధ్ర - సోమల : చిత్తూరు జిల్లా ఎస్పీ సూచనల మేరకు పల్లె నిద్రలో భాగంగా సోమల మండలం, ఇరికిపెంట గ్రామం నందు పుంగనూరు రూరల్ ఇన్స్పెక్టర్ ఎం.క్రిష్ణారెడ్డి మరియు సోమల ఎస్సై .నరసింహులు ఇరికిపెంట గ్రామ ప్రజలకు సైబర్ నేరముల గురించి, ఓ.టి.పి. మోసముల గురించి, ఏ.టి.ఎం. ల ద్వారా డబ్బు తీసుకున్నప్పుడు అమాయకులను వారి దగ్గర ఉన్న ఏ.టి.ఎం. కార్డు తీసుకుని మరొక కార్డు ఇచ్చి మోసం చేయడం గురించి, ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, జరిపే మోసాల గురించి, సెల్ ఫోన్ ని చిన్న పిల్లలు దుర్వినియోగం చేయడం గురించి, ట్రాఫిక్ నిబంధనలను పిల్లలు అతిక్రమించడం గురించి తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సర్పంచ్. రెడ్డెప్ప మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కలిసి నడిస్తే విజయం మనదే

ఆత్మీయ సమావేశంలో టిడిపి జనసేన శ్రేణులకు హేమలత పిలుపు

విశాలాంధ్ర- సత్యవేడు: వచ్చే సంవత్సరం ఎన్నికల్లో టిడిపి జనసేన గెలుపే లక్ష్యంగా కలిసి నడుద్దామని మాజీ ఎమ్మెల్యే హేమలత ఇరు పార్టీల శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టిడిపి జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన పిఎసి సభ్యుడు పసుపులేటి హరిప్రసాద్,జిల్లా కార్యదర్శి సుభాషిణి, నియోజకవర్గ ఇన్చార్జ్ లావణ్య కుమార్,టిడిపి పరిశీలకులు సురేంద్ర కుమార్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హేమలత మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో అక్రమ కేసులు పెట్టడం అక్రమ అరెస్టులుచేయడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు.సీఎం జగన్ సాగిస్తున్న అరాచక పాలనను తరిమి కొట్టేందుకు పవన్ దమ్మున్న నాయకుడిగా టిడిపి వైపు నిలబడ్డారని పేర్కొన్నారు. చంద్రబాబు అభివృద్ధి సంకల్పానికి పవన్ ఆశయం బలం తోడైందన్నారు.ఇక వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి తిరుగు లేదన్నారు.టిడిపి జనసేన కలయికలో వచ్చే సునామీతో వైసిపి కొట్టుకుపోవడం ఖాయం అన్నారు.రాష్ట్రం కోసం,రాష్ట్ర ప్రజల కోసం అందరం కలిసికట్టుగా పోరాడుదాం అన్నారు.జనసేన పిఎసి సభ్యుడు డా. హరి ప్రసాద్ మాట్లాడుతూ జగన్ రాష్ట్రంలో దోచుకో వడం దాచుకోవడం దౌర్జన్యం లాంటి త్రీడీ ఫార్ములాతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. టిడిపి జనసేన శ్రేణులు అప్రమత్తంగా ఉండి వైసీపీ కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు.జనసేన జిల్లా కార్యదర్శి సుభాషిణి మాట్లాడుతూ జనసేన టిడిపి అధికారమే ధ్యేయంగా 2024లో వైసీపీని ఇంటికి పంపించడమే లక్ష్యంగా ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేయాలని కోరారు.జనసేన నియోజ కవర్గ కన్వీనర్ లావణ్య కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి సున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,సుందర్రామి రెడ్డి,భాష, శివకుమార్,కన్నయ్య నాయుడు, మునస్వామి యాదవ్,యుగంధర్ రెడ్డి,సుధాకర్ నాయుడు,శ్రీనివాస్ యాదవ్,ఇళంగోవన్ రెడ్డి జనసేన జిల్లా కార్యదర్శి హేమ కుమార్, నాయకులు రూపేష్,మణికంఠ,చిరంజీవి,భాష,థామస్, ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా చూపుతున్న వైకాపా

విశాలాంధ్ర - గుడిపాల : బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి కృష్ణ పిలుపుమేరకు ఏదైతే మన ప్రధాని నరేంద్ర మోడీ గరీఫ్ కళ్యాణ్ యోజన పథకం కింద అమలు చేస్తున్న బియ్యాన్ని తమదంటూ ప్రచారం చేసుకుంటున్నా వైకాపా బియ్యం పంపిణీ వాహనం మీద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్టికర్ వేయించాలని బీజేవైఎం డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ సాయి ప్రతాప్ ఆధ్వర్యంలో గుడిపాల మండల అధ్యక్షుడు సోమనాథ్ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చంద్రతో కలిసి గుడిపాల మండల తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

క్యాస్ట్ సర్వేని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ కలెక్టర్

విశాలాంధ్ర-గుడిపాల : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు క్యాస్ట్ సర్వేని పకడ్బందీగా వేగంగా నిర్వహించాలని డిప్యూటీ కలెక్టర్ పేర్కొన్నారు ఈరోజు ఎంపీడీవో ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ ఎస్ శివయ్య మరియు డిస్ట్రిక్ట్ మాస్టర్ ట్రైనర్ కలెక్టర్, గుడిపాల తాసిల్దార్, ఎంపీడీవో ఈవో పి ఆర్ఆర్డి, ఏవో, ఎంఈఓ, ఏపిఎం వారు పాల్గొన్నారు.

రేషన్ వాహనాలపై మోదీ ఫోటో ముద్రించాలి

బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి డిమాండ్

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలోని 9260 రేషన్ వాహనాలపై డిసెంబర్ 2వ తేదీలోగా ప్రధాని నరేంద్ర మోడీ బొమ్మను ముద్రించాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేద, బడుగు వర్గాల కోసం బియ్యం, చక్కెర, పప్పులు 60 శాతం రేషన్ అందిస్తుంటే ఈ ప్రభుత్వం సీఎం బొమ్మను వాహనాలపై వేసుకుందన్నారు. డిసెంబర్ 2వ తేదీలోగా రేషన్ వాహనాలపై మోదీ బొమ్మ ముద్రించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం ఏఓకు వినతిపత్రం అందించారు. ఈ సమావేశంలో బీజేవైఎం నాయకులు ఉన్నారు.

ఐఎంఏ తిరుపతి బ్రాంచ్ నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర - తిరుపతి : ఐఎంఏ తిరుపతి బ్రాంచ్ నూతన కార్యవర్గాన్ని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్. ఇ.ఆర్. హరి కృష్ణ ప్రకటించారు. గత సంవత్సరం జరిగిన ఐఎంఏ ఎన్నికల్లో 2023- 24 సంవత్సరానికి గాను అధ్యక్షునిగా డాక్టర్ జనార్దన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే కార్యదర్శిగా డాక్టర్. సి. వెంకటరమణ, కోశాధికారిగా డాక్టర్. కే. కృష్ణకాంత్ ను 6 గురు ఉపాధ్యక్షులుగా, 6 గురు సంయుక్త కార్యదర్శిగా, 12 మంది కార్యవర్గ సభ్యులను ఆయన ప్రకటించారు. నూతన కార్యవర్గం నవంబర్ నెల నుండి భాధ్యతలు స్వీకరిస్తారు. ఈ సమావేశంలో రాష్ట్ర ,మాజీ అధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్. సిపాయి సుబ్రమణ్యం గారు మాట్లాడుతూ తిరుపతి శాఖ చరిత్ర చాలా ఘనమైందన్నారు. తిరుపతి నుండి చేసిన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యుల కొరకు 11 ఆఫ్ 2008 యాక్ట్ హాస్పి టల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ చాలా మార్పులు తోటి అమలు చేయడం జరిగిందన్నారు. తిరుపతి ఐఎంఏ శాఖ రాష్ట్రంలోనే గాక దేశ వ్యాప్తంగా మంచి గుర్తిం పును పొందింది అని పేర్కొన్నారు. తిరుపతి శాఖ ఎన్నో జాతీయ రాష్ట్ర సదస్సులను తన అధ్యక్షతన డాక్టర్ శ్రీహరి రావు నాయకత్వంలో నిర్వహించామని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఐఎంఏ, అప్నా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ దగ్గుబాటి శ్రీహరి రావు మాట్లాడుతూ 4 లక్షల సభ్యుల తోటి, 1700 శాఖల తోటి, వైద్యులకు వైద్య విద్యార్థులకు వచ్చే ఎటువంటి ఇబ్బందులు నైనా ఎదుర్కోవడమే గాక, వారికి, వారి కుటుంబానికి సంక్షేమంతో పాటు, రక్షణ కల్పిస్తుందని, ఐఎంఏ స్కీముల ద్వారా వైద్యులు చనిపోతే వారి కుటుంబానికి 20 లక్షలు, 6 లక్షలు గా ఆ స్కీమ్ నందలి సభ్యులకు అందజేస్తామన్నారు. అలాగే జాతీయ స్థాయిలో చేస్తున్న నిర్ణయాలను వ్యతిరేకించి, వారు చేస్తున్న తప్పులను సరిదిద్దే విధంగా 2023 యాక్టును మార్పించి గతంలో ఉన్న 2003 యాక్టును ప్రకారం విధులను నిర్వర్తించే విధంగా ఐఎంఏ విజయం సాధించిందని తెలిపారు. అలాగే వైద్య విద్యార్థులకు పరీక్షలు కాకుండా పరీక్షలు పెట్టి వారి భవిష్యత్తుఅగమ్య గోచరంగా ఉన్న పుడుతో చర్చలు జరిపి పరీక్షలను వాయిదా వేయించింది. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ పత్రికా మిత్రులు సహాయ సహకారాలు అందించాలి అని వైద్యులు ఎవరు కూడా తెలిసి ఎటువంటి నిర్లక్ష్యం రోగుల పట్ల చేయరని రోగి శరీరం తత్వంలో బట్టి వైద్య చికిత్స స్పందిస్తుంది. కావున వైద్యులకు రోగులకు అనుసంధానంగా ఐ ఎం ఎ పని చేస్తుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి డాక్టర్ వెంకట్ రమణ మాట్లాడుతూ గత కార్యవర్గ అధ్యక్షులు డాక్టర్ హరికృష్ణ కార్యదర్శి డాక్టర్ వెంకటేష్ కోశాధికారి డాక్టర్ నాగేశ్వర్రెడ్డి సహాయ సహకారాలను రాబోయే రోజులలో అందించాలని రాబోయే రోజులలో పలు ఉచిత శిబిరాలు, అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. డాక్టర్ ఆనంద్ నాయుడు రాష్ట్ర మాజీ ఐఎంఏ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం డాక్టర్ దగ్గుబాటి శ్రీహరి రావు చేసిన సేవలు అనిర్వచనీయ మైందన్నారు. ప్రస్తుతం ఐఎంఏ తిరుపతి శాఖ రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి కారణం వీరు ఇరువురు అని తెలిపారు. గత తిరుపతి శాఖ కార్యవర్గం చేసిన సేవలను అభినందిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ప్రస్తుత కార్యదర్శి డీవెల్ వెంకటేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కోశాధికారి డాక్టర్ కే కృష్ణకాంత్, ఉపాధ్యక్షులు డాక్టర్ రెడ్డెప్ప పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ సీఆర్ అకాడమీ ఛైర్మన్

పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు విచ్చేసిన ఏపీ సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా నేటి శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఏపీ సిఆర్ మీడియా అకాడెమీ ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తాను వివిధ జిల్లాలలో పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పథకాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశానని, ఈ రాష్ట్రానికి వై ఏపీ నీడ్స్ జగన్ అనే అంశాన్ని, ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తెలపడం జరుగుతోందని, గతంలో ఏ గవర్నమెంట్ కూడా చెప్పిన అన్ని హామీలు అమలు చేయలేదని, కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తాను ఇచ్చిన హామీలలో 99% అమలు చేసి పేదల పట్ల తనకున్న అంకిత భావాన్ని చాటుకున్నారని తెలిపారు. ఎలాంటి అవకతవకలు అవినీతి లేకుండా రూ. 2.50 లక్షల కోట్లను పేద ప్రజలకు, అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం ఒక గొప్ప విషయమని, 31 లక్షల ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం, బలహీన వర్గాలకు 50% అవకాశం కల్పించడం,ఎన్నో పాలనా సంస్కరణలు తీసుకువచ్చి వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో, కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా అనేక విప్లవాత్మకమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని కొనియాడారు ఇన్ని గొప్ప పనులు చేస్తున్న మన ముఖ్యమంత్రి లాంటి మంచి వారిని నా 46 సం.లలో ఎవ్వరినీ చూడలేదని కొనియాడారు. అనంతరం వారు శ్రీకాళహస్తి బయల్దేరి వెళ్లి జ్ఞాన ప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని కడప జిల్లా పర్యటనకు బయల్దేరి వెళ్ళారు.

పోలేరమ్మ గుడి హుండి లెక్కింపు

విశాలాంధ్ర -నాయుడుపేట : నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ గుడి హుండీ ను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో పాయసం శాంతారావు ఆధ్వర్యంలో దేవస్థానం అధ్యక్షులు గంధవల్లి సిద్దయ్య సమక్షంలో లెక్కించారు. 65 రోజుల వ్యవధిలో రూ 2,52,454 లు హుండీలో లభ్యమైనట్టు అధికారులు తెలిపారు. పోలేరమ్మ గుడి ఆవరణంలో జరిపిన డబ్బుల లెక్కింపులో టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసబాబు, నగరపెద్దలు గాదిరెడ్డి గోపి, సి.వి.రామన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, నల్లబోతుల రామారావు,కావేరిపాకం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ వాహనంలో కట్టెలు తరలింపు

విశాలాంధ్ర -బాలాయపల్లి : రేషన్ వినియోగదారులకు ఇంటింటికి బియ్యం పంపిణి చేసే వాహనాలు అక్రమాలకు కేంద్రంగా మారాయి. మండలంలోని జయంపు గ్రామం లో బియ్యం పంపిణి చేయాల్సిన వాహనం శనివారం కట్టెలు తరలించడం స్థానికంగా చర్చనీయంశమయ్యింది. జయంపు గ్రామంలో బియ్యం ఇంటింటికి పంపిణి చేసే వాహనం లో డ్రైవర్ ముసునూరు నాగరాజు, వాలంటీర్ ముసునూరు సుధాకర్ లు పట్టపగలు గ్రామం లో కట్టెలు తరలిస్తూ ఉండటంతోఅధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దళితులపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-కోట:రాష్ట్రంలో జరుగుతున్న దళితులపై దాడులను అరికట్టి దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ప్రభుత్వ పనితీరును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.అనంతరంకాంగ్రెస్ పార్టీ కోట మండల అధ్యక్షురాలు సుధా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని ఆరోపించారు.దళితులపై దాడులు నానాటికి పెరిగిపోతున్నాయని దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో దళితులు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. దాడులకు పాల్పడ్డ వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానిదే భవిష్యత్తు

ఏపీ. రైతు సాధికార సంస్థ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్



విశాలాంధ్ర -చిత్తూరు: ప్రకృతి వ్యవసాయానిదే భవిష్యత్తు అని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతు సాధికార సంస్థ వైస్ ఛైర్మన్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు విజయ్ కుమార్ తెలిపారు. శనివారం ప్రకృతి వ్యవసాయంపై విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో స్వయం సహాయక సంఘ సభ్యుల తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆధునిక సమాజంలో రసాయనకి ఎరువుల వినియోగం ఎక్కువైందని తద్వారా భూమిలో సారవంతం కోల్పోయి పంట ఉత్పత్తుల్లో పౌష్టిక విలువలు తగ్గిపోతున్నాయని తద్వారా అనేక అనర్థాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందన్నారు. ఆహారంలో ఉండాల్సిన పోషకాలు సరైన మోతాదులు లేకపోతే ఆరోగ్యవంతమైన సమాజం మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. రోజురోజుకు రసాయనకి ఎరువుల వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో పంట ఉత్పత్తుల్లో పౌష్టికి విలువలు క్రమేనా తగ్గిపోతున్నాయని చెప్పారు. రసాయనిక ఎరువుల వినియోగం వల్ల భూసారం నశిస్తుందని కావున వ్యవసాయ విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యదేచ్చగా ఎరువులు వినియోగం కొనసాగితే మరో ప్రకృతి ప్రళయం వచ్చి భూమిలో ఉన్న అనేక జీవరాసులు అంతరించి పోయే ప్రమాదం ఉందన్నారు. భూమిలో ఉన్న బ్యాక్టీరియా తదితర జీవరాసులు అంతరించిపోతే పెను ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుం దన్నారు. పూర్వకాలం నాటి ప్రకృతి వ్యవసాయ విధానం పట్ల అందరూ మక్కువ చూపాలిస్తుందని లేనిపక్షంలో భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకమౌతుందన్నారు. ప్రస్తుతం ప్రకృతికి విరుద్ధంగా వ్యవసాయ విధానం కొనసాగుతుందని దీనివల్ల రానున్న రోజుల్లో అనేక సమస్యలను ఎదుర్కోక తప్పదన్నారు. ప్రకృతిలో మమేకమై వ్యవసాయం చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన విషయాన్ని అందరూ గుర్తించాల్సి ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వర్షాలు సక్రంగా లేకపోయినా పంటలు వచ్చే అవకాశం ఉందన్నారు . భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పకృతి వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిందన్నారు . ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ విధానంపై విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పరంగా ప్రకృతి వ్యవసాయానికి అనేక ప్రోత్సాహాలు అందిస్తున్న నేపథ్యంలో ఈ వ్యవసాయ విధానం ఊపందుకోవాల్సిందన్నారు . ఇప్పటికే భూమిలో పోషకాలు తగ్గిపోయాయని ఈ పరిస్థితి యధావిధిగా కొనసాగితే భవిష్యత్తు అంధకారమవుతున్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలంటే ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమని చెప్పారు . ఈ సందర్భంగా పకృతి వ్యవసాయ విధి విధానాలపై స్వయం సహాయ సంఘ సభ్యులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ ,సెర్ఫ్ సీఈఓ ఇంతియాజ్ ,రైతు సాధికార సంస్థ సీఈవో రామారావు. చిత్తూరు నుంచి డి ఆర్ డి ఏ పి డి తులసి ,డిఎల్ఎంపి శ్రీని వాస రావు, డిపిఎం రవి, సరితా రెడ్డి ఏపిఎం లు మధు, సూరి, ఖాదర వల్లి, పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ఏపీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేష్ బాబు

విశాలాంధ్ర- చిత్తూరు: డిసెంబర్ 10న విజయవాడలో జరిగే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఏపీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి సురేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం ఆయన చిత్తూరులో మీడియాతో మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభను ఏర్పాటు చేసినట్లు చెప్పారు ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై ఉన్న వివక్ష తరిమి కొట్టడానికి ఉద్యోగులు సన్నద్ధం కావాలన్నారు. మహాసభను విజయవంతం చేసి ప్రభుత్వం ముందు సమస్యలు ఉంచాల్సిన అవసరం ఉందన్నారు..చిత్తూరు జిల్లా నుండి వేల సంఖ్యలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మహాసభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జేఏసీ చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గంజి. రామమూర్తి, చిత్తూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేష్ అధ్యక్షులు.యం.శరవణ,ట్రెజరర్ యస్.జయప్రకాష్ ఎ.పి.జె.ఎ.సి చిత్తూరు జనరల్ సెక్రెటరీ జ్యోతిశ్వర రావు జేఏసీ నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డి చేతుల మీదుగా రిలయన్స్ మార్ట్ ప్రారంభం

విశాలాంధ్ర - పాకాల : తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా శనివారం పాకాల పట్టణంలో రిలయన్స్ మార్ట్ ని ప్రారంభించారు. .వ్యాపార రంగంలో దూసుకు వెళ్తున్న రిలయన్స్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన రిలయన్స్ మార్ట్ ను మోహిత్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంతకుమును పు స్థానిక వైకాపా నాయకులు , రిలయన్స్ నిర్వాహకులు మోహిత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పాకాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రిలయన్స్ మార్ట్ ను ఏర్పాటు చేయడం పట్ల రిలయన్స్ సిబ్బందికి మోహిత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

ఉచిత కొరియర్ డోర్ డెలివరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- సత్యవేడు:ఆర్టీసీ సంస్థ అందిస్తున్న ఉచిత కొరియర్ డోర్ డెలివరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సత్యవేడు ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ కోరారు.కార్గో సేవల మాసోత్సవలను పురస్కరించుకొని శనివారం సత్యవేడు పట్టణంలో దీనిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ కార్గో సేవలను ప్రజలకు మరింత చేరువుగా తెచ్చేందుకు డోర్ డెలివరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు.50 కేజీల బరువుతో బుకింగ్ చేసిన పార్సల్, కొరియర్లను ఇంటి వద్దకే చేర్చడం జరుగుతుందన్నారు.అయితే పార్సల్ కౌంటర్ నుంచి పది కిలోమీటర్ల పరిధిలోపే ఉచిత డోర్ డెలివరీ సౌకర్యం ఉంటుందన్నారు.దీంతోపాటు పార్సల్ బుక్ చేయడానికి వినియోగదాలకు నగదు రహిత డిజిటల్ సేవలను ప్రవేశపెట్టినట్టు ఆయన గుర్తు చేశారు.పార్సల్ బుక్ చేసిన తర్వాత అది ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి ట్రాకింగ్ సిస్టం కూడా అందుబాటులోకి వచ్చింది అన్నారు.ఇదేగాక 12 టన్నుల వరకు సరుకు రవాణా చేయడానికి కిలోమీటర్ ప్రాతిపదికన ప్రైవేటు రవాణా చార్జీలు కన్నా అతి తక్కువ ధరలకు కార్గో వాహనాలను అద్దెకు ఇస్తామన్నారు.కార్గో ఏజెంట్గా చేరడానికి ఆసక్తి ఉన్నవారికి మండల పరిధిలో వెయ్యి రూపాయలు, పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 2500 రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించాల్సి ఉందన్నారు.ఆర్టీసీ యాజమాన్యం అందిస్తున్న కార్గో సేవలను సద్వినియోగం చేసుకొని ఆదరించాల్సిందిగా ఆయన కోరారు.అంతకుమునుపు పట్టణంలో నేతాజీ రోడ్డు,గాంధీ రోడ్డు,ఆర్టీసీ బస్టాండ్ తదితర మార్గాల్లో ఆర్టీసీ కార్మికులతో కలిసి డిపో మేనేజర్ వెంకటరమణ పార్సల్,కొరియర్ సర్వీసులపై ర్యాలీలో అవగాహన కల్పించారు.ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆర్టీసీ సిబ్బంది పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు పి ఆర్ మూర్తి,డిఎన్ వర్మ,ఏ ఎమ్ ఎఫ్ శ్రీనివాసులు,డిపో సెక్రటరీలు వి బాబు, వెంకటేశులు,ఎస్ ఎన్ బాబు,ఆర్.జయ కుమార్,గ్యారేజ్ సెక్రటరీ శేఖర్ పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రమంతా రహదారులు గుంతల మయం.... నెలవల

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమాన్ని శనివారం తెలుగు దేశం పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో విన్నమాల పంచాయతీ పెరికలంపాటి కండ్రిగ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో రాష్ట్రమంతా తెలుగుదేశం పార్టీ వేసిన రోడ్లను గుంతల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని ఎద్దేవా చేశారు. దానికి నిదర్శనమే విన్నమాల పంచాయతీలోని పెరుకులంపాటి కండ్రిగ గ్రామం అని తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన నాలుగన్నర సంవత్సర కాలంలో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశారే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన దాఖలాలు ఎక్కడా లేవని విమర్శించారు. వైసీపీ నాయకులు అక్రమంగా చేస్తున్న ఇసుక, గ్రావెల్ వ్యాపారాల వలన నియోజకవర్గంలో ఎన్నో రహదారులు గుంతల మయంగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ బాధ్యులు ఉయ్యాల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రమంతా వైసీపీ నాయకులు చేస్తున్న అవినీతి తప్ప అభివృద్ధి ఎక్కడా లేదని వాపోయారు. ఇలాంటి ప్రభుత్వాన్ని పారదోలాలనే ఉద్దేశంతోనే తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ప్రకారం తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి రాబోయే ఎన్నికలలో పోటీ చేసే విధంగా కార్యాచరణ చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు నాయుడు, విజయులు నాయుడు, మురళి రెడ్డి, అవధానం సుధీర్, గోను జకరయ్య, దార్ల రాజేంద్ర, చక్రపాణి, బల్లి ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రహదారులు బాగుచేయని అసమర్థ పాలన

- పొన్నా యుగుందర్

విశాలాంధ్ర - వెదురుకుప్పం:ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం కనీసం రహదారులు బాగుచే యలేని అసమర్థ ప్రభుత్వం గా మిగిలిపోయిందని జనసేన నియోజకవర్గ బాధ్యులు పొన్నా యుగుందర్ వ్యాఖ్యానించారు. శనివారం వెదురుకుప్పం మండలంలో జిటీ కండ్రిగ, మొరవ,దేవలంపేట,దేవరగుడి పల్లి తదితర ప్రాంతాల్లో తెలుగు దేశం, జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమం నిర్వహించారు. రోడ్లపై బైఠాయించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి,రాష్ట్ర సంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి,క్లస్టర్ ఇన్చార్జి చంగల్రాయి రెడ్డి, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి రజినీకాంత్,పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు చంద్రబాబు రెడ్డి,పార్లమెంటు వాణిజ్య విభాగా కార్యదర్శి రమణారెడ్డి, నియోజ కవర్గ టిఎన్టిసి ఉపా ధ్యక్షులు గంగయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరప్రసాద్, యూని టీ ఇన్చార్జ్ శ్రీరాములు రెడ్డి,మాజీ సర్పంచులు,మొగిలయ్య రాజేంద్రన్, గ్రామ కమిటీ అధ్య క్షులు వెంక టాద్రి నాయుడు,మునికృష్ణారెడ్డి, చంగలపందురెడ్డి, దామోదర్ రెడ్డి బూత్ కమి టీకన్వీనర్లురాజశేఖరవర్మ,బుజ్జిబాబు,కుమార్,మురళీమోహన్,వెంకటరెడ్డిముఖ్య నాయకులు నాగరాజు రెడ్డి రమేష్ నాయుడు,బాలన్న,చిన్నమిరెడ్డి మరియు జన సైనికులు పాల్గొన్నారు.

ఉచిత బియ్యం పంపిణీ స్టిక్కర్లపై రెవెన్యూ అధికారులకు మెమరాండం

విశాలాంధ్ర - చిత్తూరు: కప్పం తహసిల్దార్ కార్యాలయమున భారతీయ జనతా పార్టీ యువమోర్చా వారు ప్రజలకు అందిస్తున్న ఉచిత బియ్యం సరపర వాహనాలపై మన ప్రియతమ నేత ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ స్టిక్కర్లు మరియు భారతీయ జనతా పార్టీ గుర్తు అయిన కమలం స్టిక్కర్లు తప్పనిసరిగా అంటిం చాలని అట్లు లేని ఎడల భారతీయ జనతా పార్టీ శ్రేణి అంటిస్తుందని మెమోరాండం రెవె న్యూ అధికారికి మెమోరాండం ఇచ్చామని బీజేపీ యువ మోర్చా నాయకులు భార్గవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్.ఎస్.తులసినాథ్, అసెంబ్లీ కన్వీనర్ జి.శివ శంకర్, నేతలు కార్తీ, ముత్తుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పతాకాన్ని ఆవిష్కరించనున్న ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని పంద్యాలమడుగు పంచాయతీ లో ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్ పర్యటనలో భాగంగా తెలుగు దేశం పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు ఉదయం ఉదయం పది గంటలకు పంద్యాలమడుగు గ్రామ మంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం గతాన్ని గుర్తుకు తెచ్చుకుందాం చంద్రబాబుకు రుణపడి ఉందాం కార్యక్రమాన్ని ప్రారంభించి నున్నట్లు వారు తెలిపారు కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని కోరారు కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మాజీ సర్పంచ్ లు సీతాపతి, రామకృష్ణప్ప, పత్ర నారాయణాచారి, చిన్నికృష్ణ, విజయ్ కుమార్ రెడ్డి, మరియు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన పలువురు మహిళలు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణా నికి చెందిన జయమ్మ లలితా నాయక్ శాంతమ్మ వారి అనుచరులతో కలిసి చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్య క్షులు డాక్టర్ పసుపులేటి ఆధ్వర్యంలో శనివారం రోజున జనసేన పార్టీలో చేరడం జరిగింది. వారికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ పార్టీలో చేరిన మహిళ మనులకు పార్టీలో మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి పార్టీ అభ్యర్థిని గెలిపించడం కోసం పుంగనూరులో మీరంతా పనిచేయాలని సూచించారు పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ పుంగనూరు నేతలు జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ జిల్లా ప్రోగ్రాం కార్యదర్శి చైతన్య రాయల్ పుంగనూరు రూరల్ అధ్యక్షులు విరుపాక్షి టౌన్ ప్రెసిడెంట్ నరేష్ రాయల్ సూచనలు మేరకు చేరడంజరిగిందని తెలియజేశారు పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

హాకింగ్స్ ఇంటర్ నేషనల్ విద్యార్థులకు

కరాటే బెల్ట్, ప్రశంసా పత్రాల ప్రదానం

విశాలాంధ్ర - చిత్తూరు: జపాన్ షిటో రయూ కరాటే దూ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పరీక్షల్లో కుప్పం హాకిం గ్స్ ఇంటర్ నేషనల్ పాఠశాల విద్యార్థులకు అల్ ఇండియా కరాటే ఫెడరేషన్ టెక్నికల్ డైరెక్టర్ శ్రీ రమేష్ బాబు చేతులమీదుగా ఎంపికైన విద్యార్థులకు ఎల్లో బెల్ట్ తో తోపాటు ప్రశంసా పత్రాలను అందజే శారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక,శారీరక దృఢ త్వానికి కరాటే చాలా ఉపయుక్తమని ముఖ్యంగా ఆత్మరక్షణ, ఆత్మవి శ్వాసాలకు కరాటే రెట్టింపు ఉత్సాహాన్నిస్తుందని హితువు పలికారు. హాకింగ్స్ పాఠశాల చైర్మన్ హఫీజ్ మాట్లాడుతూ కరాటేలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఎన్నో పురస్కారాలు అందుకున్న ప్రఖ్యాత రమేష్ బాబు హాకింగ్స్ పాఠశాలకు ముఖ్య అతిథిగా రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కరాటేలో ఎన్నో సార్లు స్వర్ణ పతకాలను సాధించడంతో పాటు తెలుగు, తమిళ,కన్నడ సినీ పరిశ్రమలలో స్టంట్ మాస్టర్ గానూ రాణించడం పట్ల ఆయన సేవల ను కొనియాడారు. పాఠశాల దర్శకు లు షబ్బీర్ మరియు రఫీక్ మాట్లాడుతూ పిల్లలు మానసి కంగా, శారీర కంగా ఎదుగుదలకు ఎన్నో సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ మెరు గ్గా రాణిస్తున్నామని విద్యార్థులు , తల్లిదండ్రుల సహకారం ఇందుకు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే నిర్వాహకులు రాజు, సౌమ్యలతో పాటు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్‌గా ఉమాపతి

విశాలాంధ్ర - పలమనేరు : భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కోకన్వీనర్‌గా పెద్దపంజాని మం డలంలోని శంకర్రాయలపేటకు చెందిన ఉమాపతిని రాష్ట్ర నాయ కత్వం నియమిం చింది. శనివారం ఈమేరకు వెలువడిన సమాచారం మేరకు గతంలో మం డల అధ్యక్షులుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశా రు.దీనిని గుర్తించిన అధి ష్టానం ఆయనకు ఈబాధ్యత అప్పగిం చినట్లు స్థానిక నాయ కులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన ను పలువురు నాయ కులు కార్యకర్తలు అభినందిం చారు. ఈ సందర్భంగా కోక న్వీనర్ ఉమాపతి మాట్లాడుతూ ...తనపై నమ్మకం ఉంచి ఇం తటి బాధ్యతను అప్పగించడం ఎంతో అదృష్టంగా భావిస్తు న్నా నని అలాగే పార్టీ అభివృద్ధికి అందరు నాయకు లను, కార్యక ర్తలను కలుపుకొని రాబోయే ఎన్నికల్లో పార్టీగెలుపే లక్ష్యంగా ఎటువంటిశక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన అన్నారు.

భక్తి శ్రద్ధలతో అరుణాచల స్వామికి పూజలు

విశాలాంధ్ర -సదుం : సదుం మండల పరిధిలోని పలు ఆలయాల్లో శనివారం కార్తిక మాసం పూజలు నిర్వహించారు. స్థానిక జాంద్రపేటలో ఉన్న శ్రీ అరుణాచలేశ్వర స్వామి ఆలయం లో సోమల మండలానికి చెందిన శివ మాల భక్తులు రాత్రంతా జాగరణ చేసి పూజలు, శివనామ స్మరణ చేశారు. వారికి ఆలయ నిర్వాహకులు సురేంద్ర రెడ్డి అన్నదానం ఏర్పా టు చేశారుఅదేవిధంగా ఎర్రాతివారి పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నుంచి అన్నదానం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమం జనవరి నెల 14 తేది మకర జ్యోతి వరకు నిర్వహిస్తారు. కొత్తపల్లి లోని శ్రీవారి పాద క్షేత్రం లో ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మాల మహానాడు ఉపాధ్యక్షుడిగా మల్లేటి గంగాధర

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని మొరం గ్రామానికి చెందిన మల్లేటి గంగాధరను మాల మహానాడు ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగిం దన్నారు.ఈ సందర్భం గామల్లేటి గంగాధరమాట్లాడుతూ...తనపై నమ్మక ంతో ఇంత పెద్ద పదవి ఇవ్వడం సంతోషదాయ కమన్నారు. పెద్దల ఆదేశాలను పాటిస్తూ మాల మహానాడు అభివృద్ధి కోసం మాలాల హక్కుల సాధన కోసంకృషి చేస్తానన్నారు.తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కవులకు సన్మానం

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా శనివారం కవి సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చరిత్రకారుడు రచయిత బత్తలపల్లి మునిరథం రెడ్డి మరియు సహజ కవి వేమన్న గారికి గ్రంథాల అధికారి హేమ కుమార్ దుశ్శాలను కప్పి సన్మానించడం జరిగింది. అనంతరం గ్రంథాల అధికారి మాట్లాడుతూ... మునిరథం రెడ్డి 20 పుస్తకాలు పైన దేవాలయాల స్థల పురాణాలు వాటి చరిత్ర పరిశోధించి గ్రంథ రూపంలో తీసుకొచ్చారని తెలిపారు. కవులు వారి యొక్క భావోద్రేకాలతో సమాజానికి ఎటువంటి హితం కావాలోసాహిత్య రూపంలోకి తీసుకొచ్చి ప్రజలకు అందించడం జరుగుతుంది. ఇట్లాంటి కవులను ప్రోత్స హించి ముందుకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందగోపాల్, అంజనేయులు,వేణుగోపాల్‌రెడ్డిపాఠకులు పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైదేహి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బెంగళూరులోని వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆధ్వ ర్యంలో ఆదివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామనగర్ కాలనీలో గల రోటరీక్లబ్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చిత్తూరు మాజీ శాసనస భ్యురాలు డీకే సత్యప్రభ మూడవ వర్ధంతిని పురస్కరించుకుని ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్యాన్సర్, గుండె, న్యూరాలజీ తదితర వ్యాధులతో బాధపడే వారికి ఈ శిబిరంలో వైద్య సేవలు అందిస్తామన్నారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మహిళా దొంగ అరెస్ట్

---- బంగారు నగలు స్వాధీనం ----

విశాలాంధ్ర -చిత్తూరు: మహిళా దొంగను అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి 2 62 గ్రాములు బంగారు నగలుస్వాధీనం చేసుకున్నట్లు నగిరి డిఎస్పి రవికుమార్ తెలిపారు. శనివారం చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన పుత్తూరు కు చెందిన అనసూయ అనే మహిళ పుత్తూరు బస్సులో చిత్తూరు వైపు వస్తుండగా ఆమెను వెంబడించిన చిత్తూరు నగరం లెనిన్ నగర్‌కు చెందిన రాధిక(27) చాకచ క్యంగా అన సూయ బ్యాగులో ఉన్న బంగారు నగల ను అపహరించింది. ఈ విష యాన్ని గుర్తించిన అనసూయమ్మ ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయ డంతో రంగంలోకి దిగిన పోలీసులు పలు విధా లుగా దర్యాప్తు కొనసాగించి శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం చర్చి వద్ద రాధిక అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి 252 గ్రాములు బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలి పారు. ఈ కేసును త్వరగా చేదించిన పోలీసులకు నగదు రివార్డును ప్రకటించారు.

శ్రీవారి ఆలయం నుండి పంచమి తీర్థానికి సారె

- వెంకన్న కానుకగా రూ.2.5 కోట్లు 5 కిలోల బంగారు ఆభరణాలు

విశాలాంధ్ర - తిరుమల : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం పంచమితీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారె సమర్పించారు.ప్రతి ఏటా పంచమితీర్థం రోజున తిరుమల నుంచి సారె తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తిరుమలలో ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పంచమీ తీర్థం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో సంప్రదాయబద్ధంగా సారె ఊరేగింపు మొదలైందని తెలిపారు. ఈ సారె ఊరేగింపుగా కాలినడకన తిరుపతిలోని అలిపిరి, కోమలమ్మ సత్రం, తిరుచానూరు పసుపు మండపం మీదగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని చెప్పారు. తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు పద్మసరోవరంలో పుణ్యస్నానాలు ఆచరి స్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని టీటీడీ నియమనిష్టలతో, భక్తి శ్రద్ధలతో అద్భుతంగా నిర్వహిస్తోందని చెప్పారు.ఈవో ఏవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ఆలయం నుండి రూ.2.5 కోట్లు విలు వైన 5 కిలోల బరువు గల బంగారు కాసులమాల, యజ్ఞోపవీతం అమ్మ వారికి కానుకగా సమర్పిస్తున్నట్టు తెలియజేశారు.ముందుగా శ్రీవా రి ఆలయంలో ఉదయం 2.30 నుండి పరిమళాన్ని(నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం) విమాన ప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం శ్రీవారి వక్షఃస్థల లక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 4.30 గంటలకు తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు, ఆభరణంతో కూడిన సారె ఊరేగింపు మొదలైంది. ఈ సారెను గజాలపై ఆలయ నాలుగు మాడ వీధుల గుండా ఊరేగించి అనంతరం కాలినడకన తిరుమల నుంచి తిరుపతిలోని అలిపిరి వద్దకు తీసుకెళ్లారు.అక్కడ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆభరణాలతో కూడిన శ్రీవారి సారెను జెఈవో వీరబ్రహ్మంకు అందజేశారు. అక్కడినుండి కోమలమ్మ సత్రం, శ్రీ కోదండరామాల యం, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, లక్ష్మీపురం సర్కి ల్, శిల్పారా మం నుండి తిరుచానూరు పసుపు మండపం వద్దకు సారె చేరుకుంది. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మాడవీధుల గుండా ప్రదక్షిణగా వెళ్లి పద్మపుష్కరిణిలో అమ్మవారికి సారె సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యులు, సలహాదా రులు, అధికారులు పాల్గొన్నారు.

అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ

కేంద్రాన్ని ప్రారంభించిన ఎమెల్యే చెవిరెడ్డి , తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మెహిత్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్స వాల్లో ఆఖరు ఘట్టమైన పంచమీ తీర్థంను పురస్కరించుకుని తిరుచానూరు గ్రామ సర్పంచ్ రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి నిరంతరాయంగా 25వేల మందికి పైగా అల్పాహారం, భోజనం పంపిణీ చేశారు.అన్నదాన కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మెహిత్ రెడ్డిలు పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు.ఏపీ,తెలంగాణ,తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు పవిత్ర స్నానం ఆచరించాలని వచ్చారు.వీరందరికీ సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి ప్రతి ఏటా అన్న పానీయాలు వితరణ చేస్తూ గత 9సంవత్సరాల నుండి ప్రతి యేటా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న క్రమంలో ఈ ఏడాది కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం రాత్రి నుంచే వంట వార్పు కార్యక్రమం మొదలు పెట్టారు శుక్రవారం రాత్రి 7వేల మందికి అల్పాహారం,శనివారం ఉదయం 10వేల మందికి అల్పాహారం,మధ్యాహ్న 25 వేల మందికి భోజనం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు నరేష్ రెడ్డి, యోగానంద రెడ్డి, ఆర్ఆర్ యూత్ పాల్గొన్నారు.

జగన్ గారూ...! రహదారులు బాగు చేయండి

------ టీడీపీ, జనసేన నిరసన ------

విశాలాంధ్ర-తొట్టంబేడు: జగన్ గారూ..! గుంతలమయమైన రహదార్లకు మోక్షం కల్పించాలని టీడీపీ, జనసేన నేతలు డిమాండు చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపు మేరకు శనివారం శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో 'గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేదీ' కార్యక్రమం నిర్వహించారు. గుంతలమయమైన రహదార్లపై పడవలు వదలి నిరసన తెలియచేశారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్ కాలనీ, దక్షిణ కైలాసగిరి కాలనీ, తొట్టంబేడు మండలం కొత్త కండ్రిగ గ్రామాల్లో ఈ నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నేతలు మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రహదారుల మరమ్మతులు గాలికి వదిలేశారన్నారు. గ్రామీణ రోడ్లతో పాటు ప్రధాన రహదారులు అన్నీ ఎక్కడ చూసినా గుంతలమయం కావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అయినా జగన్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. నాలుగన్నరేళ్లుగా తట్టెడు మట్టి వెయ్యలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతాడా అని వారు ప్రశ్నించారు. కొత్త రోడ్లు వెయ్యలేదని... కనీసం గుంతలకి మట్టి కూడా వెయ్యలేని దయనీయ పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. గుంతలమయం అయిన రోడ్డు లో ప్రజల ప్రయాణం తీవ్ర ఇబ్బందిగా వాహన దారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఐదు నెలల్లో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని రోడ్లు బాగు చేసి... అవసరం అయిన చోట కొత్త రోడ్లు వేస్తామని ప్రజలకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా, టీడీపీ పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి , ఐటీ కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు పేట చంద్ర శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి , దినేష్ , కవిత, గురవయ్య , జ్యోతి రామ్ , రాజేష్, సురేష్, జనసైనికులు శివ, హేమంత్ , తులసీ రామ్ , గోపి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు నీళ్లు... క్వారీలలో భారీ పేలుళ్లు

విశాలాంధ్ర - వి. కోట : మండలంలోని క్వారీలలో ప్రభుత్వ నిబంధనలు గాలికొదిలేశారు. బండ్లు పెకిలించే క్రమంలో భారీ పేలుళ్లు పెడుతున్నారు. దీంతో సమీపంలోని పంట పొలాలు ధ్వంసం కావడం. సేద్యానికి ఏర్పాటు చేసుకున్న బోరు బావులు పూడిపోవడం లాంటి సంఘటనలు జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే గ్రామాలహసమీపాల్లో ఉన్న క్వారీ ల పేలుళ్లతో నివాస గృహాలు బీటలు వారుతున్నాయి. ఇదే క్రమంలో ఎం ఎం కుంట సమీపంలో ని క్వారీలు పేలుళ్ల పై ఆ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్రికెట్ అభిమానులకు తీపి కబురు..!

తుమ్మలగుంట కేవీఎస్ క్రీడా మైదానంలో బిగ్ స్క్రీన్ పై భారత్ ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్..

- ఉచిత ప్రవేశం, భోజన వసతి, డీజే లైటింగ్ ఏర్పాటు - 10వేల మంది వీక్షించేందుకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతిలో క్రికెట్ క్రీడాభిమానులకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా బాయ్స్,అండ్ గర్ల్స్ క్రికెట్ అసోసియేషన్ వారు తీపి కబురు అందించారు.ప్రపంచ వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భారత్ ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్ ను తిలకించేందుకు అతిపెద్ద స్క్రీన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర క్రీడా మైదానంలో మధ్యాహ్నం 1 గంటల నుంచి మ్యాచ్ ముగిసేంత వరకు నిరంతరా యంగా ప్రత్యక్ష ప్రసారమయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు.సుమారు 12 అడుగుల ఎత్తు 36 అడుగుల వెడల్పు కలిగిన అతి పెద్ద స్క్రీన్ లు, డీజే సౌండ్స్ అండ్ లైటింగ్ ఏర్పాటు చేశామని, ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ ఫైనల్ పోటీలను అభిమానులు అందరూ ప్రశాంతంగా వీక్షించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.సుమారు 7 వేల నుంచి 10 వేల మంది ఒకే చోటు నుంచి క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు.అక్కడకు వచ్చిన క్రికెట్ అభిమానులు అందరికీ ఉచిత ప్రవేశం,రాత్రి భోజనం ఏర్పాటు చేశా మన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ఆనందంగా క్రికెట్ మ్యాచ్ వీక్షించాలని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సాఫ్టాల్ విన్నర్స్‌గా అప్పనపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : శంకర్ రాయల పేట ఉన్నత పాఠశాల వేదికగా శనివా రం సీనియర్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వేదవతి అధ్యక్షత వహించి క్రీడలను సర్పంచ్ హరినాథ్ ప్రారంభించారు క్రీడలలో సీనియర్ బాయ్స్ సాఫ్ట్ బాల్ విన్నెర్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పినపల్లి రన్నర్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంకర్ రాయలపేట అదేవిధంగా బాలికల విభాగంలో విన్నెర్స్ శంకర్ రాయలపేట మరియు రన్నర్స్ అప్పినపల్లిగా నిలిచారు కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాజీ పాఠశాల చైర్మన్ శ్రీనివాసులుపీడీలుతులసి వంశి ఉదయ్ పాల్గొన్నారు

మండల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

మండల అభివృద్ధికై 70 కోట్ల నిధులు

మండల సర్వసభ్య సమావేశంలో తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండల అభివృద్ధికి తాను అధిక ప్రాధాన్యతనిస్తానని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లోకనాథం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం తాను మొట్టమొదట రాజకీయ జీవితం ప్రారంభించింది పాకాల మండలం నుండేనని గుర్తు చేసుకున్నారు. ఆరోజు పాకాల ప్రజలు చూపిన ఆదరణ ఇప్పటికీ తనకు గుర్తున్నదని అందుకే పాకాల పట్ల తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. ఇప్పటికే మండలాభివృద్ధికి 70 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రెండు నుండి నాలుగు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ధ్యాన మందిరాలు, స్మశాన వాటికల అభివృద్ధి ,సమావేశ మందిరాలు, హెల్త్ క్లినిక్ భవనాలు ,సిమెంట్ రోడ్లు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని. అయితే ప్రతిపక్ష పార్టీల నాయకులు చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. గ్రామాల్లోకి వెళితే తాము చేసిన అభివృద్ధి కనిపిస్తుందనీ నాలుగేళ్లుగా ప్రజా సమస్యలను పట్టించుకోని వారు ఇప్పుడు ప్రతి ఇంటికి తిరుగుతున్నారని ప్రజా సమస్యల పరిష్కారం కై కృషి చేసుంటే ఇప్పుడు అలా తిరగాల్సిన అవసరమే ఉండేది కాదన్నారు. గ్రామాలలో తాము చేసిన అభివృద్ధి కారణంగానే గడపగడపకు వెళ్తున్న తనకు అపూర్వ ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరినీ తమ కుటుంబ సభ్యులుగా భావించి వారి కష్టసుఖాలలో పాలు పంచుకోవాలనే ఉద్దేశంతో కరోనా సమయంలో కూరగాయలు, పండ్లు , కోడి గుడ్లు ,నిత్యవసర వస్తువులు , సి విటమిన్లు , శానిటైజర్లు ,ఆనందయ్య ముందు పంపిణీ చేశామ న్నారు. పెళ్లిళ్లు జరిగే కుటుంబానికి పెళ్ళికానుక అందిస్తున్నామని, పండుగ సమయాలలో స్వీట్లు , బట్టలు అందజేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు దీనిని జీవించుకోలేక పోతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జగనన్నకే సాధ్యమని రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఒక లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు నేరుగా వారి బ్యాంకు అకౌంట్లోకి వెళ్లాయన్నారు. జగనన్న ముందు ఆలోచనతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని కావున వచ్చే ఎన్నికల్లో మరలా జగనన్న ముఖ్యమంత్రి అయ్యేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకి వివరించి మరలా వైసిపికే ఓటు వేసేలా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మునీశ్వర్ రెడ్డి తహ సిల్దార్ భాగ్యలక్ష్మి ,ఈ ఓ ఆర్ డి మాలతి లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.